
Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607



# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 23 జూలై 2026





## ‘అబ్జెక్షన్ మై లార్డ్’

### ఈ సిరీస్ హిట్ అవుతుంది: చిరంజీవి

#### శ్రీకాంత్ ప్రధాన పాత్రలో జీ5 రూపొందించిన ఒరిజినల్ జూలై 31 నుంచి స్ట్రీమింగ్

కొత్త తరహా సినిమాలను అభినందిస్తూ వాటికి తన వంతు సపోర్ట్‌ను అందించే మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరోసారి ఓ న్యూ కాన్సెప్ట్ కంటెంట్‌కు అండగా నిలిచారు. అదే ‘అబ్జెక్షన్ మై లార్డ్’. ఈ ఒరిజినల్ ట్రైలర్‌ను చిరంజీవి విడుదల చేశారు. ఈ నటుడు శ్రీకాంత్ మేకా ప్రధాన పాత్రలో రూపొందిన ఈ సిరీస్ ప్రముఖ ఓటీటీ ఛానెల్ జీ5లో జూలై 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది. వైవిధ్యమైన సినిమాలు, సిరీస్, షోస్‌తో ప్రేక్షకులను అలరిస్తోన్న జీ5 తన ప్రత్యేకతను నిలుపుకుంటూ ‘అబ్జెక్షన్ మై లార్డ్’ అనే కోర్ట్ డ్రామాతో మెప్పించటానికి సిద్ధమవుతోంది. అందులో భాగంగా మేకర్స్ ‘అబ్జెక్షన్ మై లార్డ్’ అనే ఒరిజినల్ ట్రైలర్‌ను బుధవారం రోజున రిలీజ్ చేశారు మెగాస్టార్ చిరంజీవి.

## ‘మారెమ్మ’

### సెప్టెంబర్ 10న గ్రాండ్ రిలీజ్




మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ విలేజ్ యాక్షన్–డ్రామా ‘మారెమ్మ’తో హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్ర నిర్మాతలు సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ని ఖరారు చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 10, 2026న థియేటర్లలో విడుదల కానుందని ప్రకటించారు.

కొత్తగా విడుదలైన పోస్టర్‌లో మాధవ్ యుద్ధంలో పోరాడి వచ్చినట్టుగా ఇంటెన్స్ అవతార్‌లో ఆకట్టుకుంటున్నారు. ఈ పోస్టర్‌లో ఆయన పాత్రలోని రా ఇంటెన్సిటీతో పాటు భావోద్వేగాలను బలంగా చూపించారు. హీరోకు, పవిత్రమైన ఆవుకు మధ్య కనిపించే పేస్ అఫ్, ఈ సినిమా కథా నేపథ్యాన్ని ఆసక్తికరంగా ప్రజెంట్ చేస్తోంది.

## ‘యమకింకరుడు’ ట్రైలర్ విడుదల చేసిన “రాక్షసుడు” నిర్మాత కె.ఎస్. రామారావు!

### తెలుగులో మొదటి AI (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సినిమాగా ‘యమ కింకరుడు’



ప్రముఖ నిర్మాత, దర్శకుడు తుమ్మలపల్లి రామసత్యనారాయణ టైటిల్ పాత్ర పోషిస్తూ, దర్శకత్వం వహించి నిర్మిస్తున్న వినూత్న చిత్రం ‘యమ కింకరుడు’. తెలుగు సినీ చరిత్రలోనే మొదటిసారిగా AI (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికతతో రూపుదిద్దుకున్న చిత్రంగా ఇది చరిత్ర సృష్టించనుంది. ఈ చిత్రంలో వర్సటైల్ యాక్టర్ సుమన్ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ సీనియర్ నిర్మాత కె.ఎస్. రామారావు విడుదల చేశారు. ట్రైలర్ ఆకట్టుకునే విధంగా ఉందంటూ చిత్ర యూనిట్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ఇంకా ఆయన మాట్లాడుతూ: “తెలుగు ఇండస్ట్రీలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రామసత్యనారాయణ ఎప్పుడూ ముందుంటారు. AI సాంకేతికతతో తెలుగులో మొదటి సినిమా తీయడం అభినందనీయం.

## ‘మెయిన్ వాపస్ ఆవుంగా’ విజయోత్సవం

### ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపిన ఇమ్తియాజ్ అలీ



హిందీ చిత్రం ‘మెయిన్ వాపస్ ఆవుంగా’ దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. విడుదలై ఆరు వారాలు పూర్తయినా ఈ సినిమా ఇంకా మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. ప్రస్తుతం భారతదేశంలో 450కు పైగా షోలతో పాటు విదేశాల్లోని 10 దేశాల్లో కూడా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. బాలీవుడ్, హాలీవుడ్ చిత్రాల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ ఈ సినిమా తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది.

ఈ ఏడాది హిందీ చిత్రాల్లో అత్యంత భారీ విదేశీ విడుదలల్లో ఒకటిగా నిలిచిన ఈ సినిమా, 59 దేశాల్లో 804 స్క్రీన్‌లపై విడుదలైంది. హిందీ రాష్ట్రాలతో పాటు హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా వంటి నగరాల్లో కూడా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించడం విశేషం.




Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 23 జూలై 2026









Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు





ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 23 జూలై 2026






Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 23 జూలై 2026












Telugu Cinema Daily e-Paper


Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /గురువారం 23 జూలై 2026



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 23 జూలై 2026